ఆరోగ్యం మరియు మానవ సేవల విభాగం

# డెవలప్మెంటల్ డిజబిలిటీస్ DD మాఫీ డివిజన్: సర్వీస్ సారాంశం

2024

NEBRASKA
Good Life. Great Mission.

# మెడికల్ ఇన్-హోమ్ హాబిలిటేషన్

*క్రింద పేర్కొన్న సర్వీస్ నిర్వచనం మరియు పరిమితులలో అన్నీ వివరాలు మరియు ఆవశ్యకతలు చేర్చబడవు. సర్వీస్ ప్రమాణాలు, పరిమితులు, ప్రొవైడర్ రకాలు మరియు అర్హతలు మరియు రీయింబర్స్మెంట్ సమాచారం కోసం తగిన మెడిక్ఎయిడ్ HCBS DD మాఫీని చూడండి.*

## మాఫీ లభ్యత

కంప్రెహెన్సివ్ డెవలప్మెంటల్ డిజబిలిటీస్ (CDD) మాఫీ

## NFOCUS సర్వీస్ కోడ్‌లు

**మెడికల్ ఇన్-హోమ్ హాబిలిటేషన్ - ఏజెన్సీ** 9220

## సర్వీస్ నిర్వచనం

మెడికల్ ఇన్-హోమ్ హాబిలిటేషన్ అనేది ఒక స్వల్ప-కాలిక హాబిలిటేటివ్ సర్వీస్, దీనిని ఇంట్లో ఒంటరిగా ఉండలేని, పునరావృతమయ్యే తీవ్రమైన మానసిక సమస్య లేదా ప్రవర్తన కారణంగా సాధారణంగా షెడ్యూల్ చేసిన రోజువారి కార్యకలాపాలు లేదా ఉద్యోగం చేయలేని పాల్గొనేవారికి అందిస్తారు.

## ప్రధాన నియమాలు

A. పాల్గొనేవారు తమ అవసరాల ఆధారంగా ప్రతి సర్వీసును ఎంచుకోవాలి.

1. సర్వీసులు స్వతంత్రతను మరియు కమ్యూనిటీలో కలిసిపోవడాన్ని మెరుగుపరచాలి; మరియు
2. ఎంచుకున్న మాఫీ సర్వీసులు మరియు వాటిని అందించే వారి గురించి పాల్గొనేవారి వ్యక్తిగత సపోర్ట్ ప్లాన్ (ISP)లో డాక్యుమెంట్ చేయాలి.

B. మెడికల్ ఇన్-హోమ్ హాబిలిటేషన్‌లో ఈ క్రిందివి ఉంటాయి:

1. పాల్గొనేవారి కోసం హాబిలిటేటివ్ సర్వీసులు, ఎవరికి అయితే:
    a. ఇటీవల ఆసుపత్రిలో చేరి ఇంటి వద్ద కోలుకుంటున్న వారు; లేదా
    b. వైద్య పరిస్థితుల కారణంగా ఇంట్లో ఒంటరిగా వదిలేయడం సురక్షితం కానటువంటి సందర్భాలలో, ఉదాహరణకు ఉష్ణోగ్రతలు నిర్దిష్ట డిగ్రీల కంటే తక్కువగా ఉన్నప్పుడూ లేదా గాలి నాణ్యత తక్కువగా ఉన్నపడూ. పరిస్థితులు తప్పనిసరిగా:
        i. వైద్యుడు లేదా ఇతర సారూప్య నిపునుడి ద్వారా ఆర్డర్‌లలో పేర్కొనాలి;
        ii. పాల్గొనేవారికి సంభందించినది అయ్యి ఉండాలి;
        iii. సర్వీసును ఉపయోగిస్తున్న రోజున అవసరం ఆధారంగా పరిశీలించబడాలి మరియు డాక్యుమెంట్ చేయబడాలి; మరియు
        iv. కనీసం సంవత్సరానికి ఒకసారి వైద్యుడు మూల్యాంకనం చేయాలి.
2. రోజువారి జీవనం, ఆరోగ్య నిర్వహణ, మరియు పర్యవేక్షణ కార్యకలాపాలలో మద్దతు అందిస్తుంది.

C. మెడికల్ ఇన్-హోమ్ హాబిలిటేషన్ ఒక నివాసయోగ్యమైన సర్వీస్ మరియు దీనిలో హాబిలిటేషన్ కార్యక్రమాలను తప్పకుండా చేర్చాలి. వ్యక్తిగత హాబిలిటేషన్ కార్యక్రమాలను తప్పక నిర్వహించాలి, మరియు సర్వీసును అందించే ప్రతిసారి డేటాను రికార్డ్ చేయాలి.

D. మెడికల్ ఇన్-హోమ్ హాబిలిటేషన్‌కు ఈ క్రింది పరిమితులు ఉంటాయి:

1. మెడికల్ ఇన్-హోమ్ హాబిలిటేషన్‌ను కేవలం పాల్గొనేవారి ఇంటిలో మాత్రమే అందించాలి.

2. ప్రొవైడర్, పాల్గొనేవారితో వారి ఇంట్లో సర్వీసును అందించాలి.
3. ఈ సర్వీసును అందించే ముందు DDD క్లినికల్ టీమ్ ఈ సర్వీస్ కోసం అభ్యర్థనలను ఆమోదించాలి మరియు ఈ సర్వీస్ వినియోగంపై నిరంతర పర్యవేక్షణను అందించాలి.
4. పాల్గొనేవారు మెడికల్ ఇన్-హోమ్ హాబిలిటేషన్‌ను ఇతర రోజువారి సర్వీసులతో కలిపి పొందవచ్చు, అయితే మొత్తంగా అన్నీ వారానికి 35 గంటలను మించరాదు. సోమవారం ఉదయం 12:00 నుండి ఆదివారం రాత్రి 11:59 వరకు ఒక వారంగా నిర్వచించబడుతుంది. ఇతర డే సర్వీసులు:

    a. అడల్ట్ డే;
    b. బిహేవియరల్ ఇన్-హోమ్ హాబిలిటేషన్;
    c. కమ్యూనిటీ ఇంటిగ్రేషన్;
    d. డే సపోర్ట్‌లు;
    e. ప్రీవొకేషనల్;
    f. చిన్న సమూహాల వొకేషనల్ సపోర్ట్;
    g. సపోర్టెడ్ ఎంప్లాయ్‌మెంట్ - ఇండివిడ్యుయల్;
    h. సపోర్టెడ్ ఎంప్లాయ్‌మెంట్ - ఫాలో-ఎలాంగ్; మరియు
    i. వొకేషనల్ రీహాబిలిటేషన్ జాబ్ సీకింగ్ మరియు జాబ్ కోచింగ్.

5. రెసిడెన్షియల్ హాబిలిటేషన్‌ను అందుకుంటున్న పాల్గొనేవారికి మాత్రమే మెడికల్ ఇన్-హోమ్ హాబిలిటేషన్ లభిస్తుంది.
6. పాల్గొనేవారు థెరాప్యూటిక్ రెసిడెన్షియల్ హాబిలిటేషన్, ఇండిపెండెంట్ లివింగ్, లేదా సపోర్టెడ్ ఫ్యామిలీ లివింగ్ అందుకుంటున్నప్పుడు మెడికల్ ఇన్-హోమ్ హాబిలిటేషన్‌ను పొందలేడు.
7. మెడికల్ ఇన్-హోమ్ హాబిలిటేషన్‌లో ఈ క్రింది వాటితో సహా పబ్లిక్ ఎడ్యుకేషన్ ద్వారా లభించే ఏదైనా సర్వీస్ లేదా సర్వీసులో భాగం ఉండదు:

    a. ఆఫ్టర్-స్కూల్ పర్యవేక్షణ మరియు ఎండాకాలం విరామాలు, షెడ్యూల్ చేసిన స్కూల్ సెలవులు, మరియు టీచర్ ఇన్-సర్వీసు వంటి స్కూల్ సెషన్ లేని సమయాల్లో పగటిపూట సర్వీసులతో సహా స్థానిక స్కూల్ డిస్ట్రిక్ట్ కార్యక్రమాలు;
    b. ఎంచుకున్న స్కూల్ (పబ్లిక్, ప్రైవేట్, లేదా హోమ్)తో సంబంధం లేకుండా పాల్గొనే వారి కోసం స్థానిక స్కూల్ డిస్ట్రిక్ట్ ఏర్పాటు చేసిన స్కూల్ గంటలలో; మరియు
    c. అందించే లేదా లభించే విద్యా సర్వీసుల గంటలు, వారానికి 35 గంటల డే సర్వీసుల మొత్తంలో చేర్చబడతాయి.

8. మెడికల్ ఇన్-హోమ్ హాబిలిటేషన్, మెడిక్‌ఎయిడ్ ద్వారా అందించే ఇతర సమాన సర్వీసులకు ఓవర్‌ల్యాప్, భర్తీ, లేదా డూప్లికేట్ అవ్వకూడదు.

E. పాల్గొనేవారు క్రిటికల్ కేర్ కోసం ఆసుపత్రిలో చేరినప్పుడు మెడికల్ ఇన్-హోమ్‌ను ఆసుపత్రిలో అందించవచ్చు.

1. పాల్గొనేవారు ఆసుపత్రిలో ఉన్నప్పుడు వారి అవసరాలను తీర్చడానికి మరియు వారు తిరిగి ఇంటికి సజావుగా వెళ్ళడంలో సహాయపడటానికి మద్దతులు రూపొందించబడతాయి.
2. పాల్గొనేవారు తమ ప్రస్తుత స్వతంత్రత స్థాయిని నిర్వహించడంలో సహాయపడే బోధన నైపుణ్యాలు, అవసరమైన విధంగా ప్రవర్తన మద్దతును అందించడం, మరియు పాల్గొనేవారు ఆసుపత్రిలో ఉన్నప్పుడు వారి చికిత్స మరియు రికవరీలో సహాయపడే రోజువారి జీవన కార్యకలాపాలలో మద్దతును అందించడం వంటివి మద్దతులలో ఉంటాయి.
3. మద్దతులలో ఆసుపత్రి సిబ్బంది నిర్వహించే ఆరోగ్య నిర్వహణ కార్యకలాపాలు, చికిత్సలు, ప్రక్రియలు, ఔషధాలు అందించడం లేదా పద్ధతులు వంటివి ఉండవు.
4. ఈ సర్వీసును ఆసుపత్రిలో అందించినప్పుడు మరియు పాల్గొనేవారు ఆసుపత్రి నుండి బయటకు వచ్చినప్పుడు ఈ వ్యక్తి-కేంద్రీకృత సర్వీస్ ప్రణాళిక నవీకరించబడుతుంది.

F. మెడికల్ ఇన్-హోమ్ హాబిలిటేషన్ ప్రతి సందర్భానికి 90 క్యాలెండర్ రోజులకు మాత్రమే పరిమితం అవుతుంది. ప్రతి సందర్భానికి అదనపు గంటలను DDD సెంట్రల్ ఆఫీస్ అడ్మినిస్ట్రేషన్ ఆమోదించాలి.

## ప్రొవైడర్ ఆవశ్యకతలు

*క్రింద పేర్కొన్న సమాచారంలో ప్రొవైడర్‌ల ఆవశ్యకతలు అన్నీ చేర్చబడలేదు. ఈ నిర్దిష్ట DD సర్వీస్‌ల ప్రొవైడర్‌ల గురించి సాధారణ సమాచారం కోసం ఉద్దేశించబడింది.*

A. మాఫీ సర్వీసుల ప్రొవైడర్‌లు అందరూ:

1. మెడిక్‌ఎయిడ్ ప్రొవైడర్ అయ్యి ఉండాలి;
2. నెబ్రాస్కా అడ్మినిస్ట్రేటివ్ కోడ్ మరియు నెబ్రాస్కా స్టేట్ చట్టాలకు వర్తించే అన్నీ శీర్షికలకు అనుగుణంగా ఉండాలి;
3. మెడిక్‌ఎయిడ్ విభాగం మరియు దీర్ఘ-కాల సంరక్షణ సర్వీస్ ప్రొవైడర్ ఒప్పందంలో వివరించిన ప్రమాణాలను పాటించాలి;
4. అభ్యర్థించినప్పుడు DHHS శిక్షణలను పూర్తి చేయాలి; మరియు
5. యూనివర్సల్ జాగ్రత్తలను తీసుకోవాలి.

B. మెడికల్ ఇన్-హోమ్ హాబిలిటేషన్‌ను DD ఏజెన్సీ ప్రొవైడర్ ద్వారా అందించవచ్చు.

1. DD ఏజెన్సీ ప్రొవైడర్ అనేది DD సర్వీసులను అందించడానికి మెడిక్‌ఎయిడ్ ప్రొవైడర్‌గా నమోదు చేసుకున్న మరియు DHHS ద్వారా ధృవీకరణ పొందిన కంపెనీ మరియు ఇది ఈ క్రింది బాధ్యతలను కలిగి ఉంటుంది:

   a. పాల్గొనేవారితో కలిసి పని చేసే ఉద్యోగులను నియమించడం మరియు పర్యవేక్షించడం;
   b. అర్హతలు, అనుభవం మరియు ప్రదర్శించిన సామర్థ్యాల ఆధారంగా సిబ్బందిని నియమించడం;
   c. అవసరమైన సంరక్షణ స్థాయిని అందించడానికి సిబ్బందికి అర్హత ఉండేలా శిక్షణను అందించడాన్ని నిర్ధారించాలి;
   d. శిక్షణ ప్రణాళికలు DHHSకు అందుబాటులో ఉంచడానికి అంగీకరించాలి;
   e. సర్వీసుల తగినంత లభ్యత మరియు నాణ్యతను నిర్ధారించాలి; మరియు
   f. ఇతర అడ్మినిస్ట్రేటివ్ విధులు.

C. మెడికల్ ఇన్-హోమ్ హాబిలిటేషన్ స్వీయ-నిర్దేశం కాదు.

D. పాల్గొనేవారి సంరక్షకుడు లేదా ఇతర చట్టబద్ధంగా బాధ్యత ఉన్న వ్యక్తి కాని, ఇతర ఆవశ్యకతలను అన్నిటినీ అందుకునే ఒక పాల్గొనేవారి బంధువు మెడికల్ ఇన్-హోమ్ హాబిలిటేషన్‌ను అందించవచ్చు. ఈ సర్వీస్ కేవలం ఏజెన్సీ ప్రొవైడర్ నుండి మాత్రమే అందించబడుతుంది కాబట్టి, బంధువు తప్పనిసరిగా ఏజెన్సీ ప్రొవైడర్ ఉద్యోగి అయ్యి ఉండాలి.

E. మెడికల్ ఇన్-హోమ్ హాబిలిటేషన్ కోసం ఆపరేషనల్ ఎలక్ట్రానిక్ విజిట్ వెరిఫికేషన్ (EVV) సిస్టమ్ అవసరం, ఇది సర్వీస్ అపార్ట్మెంట్‌ల చెక్‌ఇన్ మరియు చెక్‌ఔట్‌లను ఎలక్ట్రానిక్‌గా అనుమతిస్తుంది. మెడికల్ ఇన్-హోమ్ ప్రొవైడర్‌లకు EVV సిస్టమ్ కోసం కంప్యూటర్ నైపుణ్యాలు మరియు సాంకేతికతకు ప్రాప్యత అవసరం.

## రేట్లు

A. మెడికల్ఇన్-హోమ్ హాబిలిటేషన్‌ను పాల్గొనేవారి వార్షిక స్వతంత్ర బడ్జెట్ మొత్తం నుండి కొనుగోలు చేయాలి.
B. మెడికల్ ఇన్-హోమ్ హాబిలిటేషన్ గంటల ప్రకారంగా రీయింబర్స్ చేయబడుతుంది.
C. మెడికల్ ఇన్-హోమ్ హాబిలిటేషన్ కోసం రేటులో రవాణా ఖర్చు చేర్చబడదు.
D. DD రేట్లు DD ప్రొవైడర్ వెబ్‌పేజీపై జాబితా చేయబడతాయి.

1. ఒక సమయంలో కేవలం ఒక ఫీజు షెడ్యూల్ మాత్రమే అమలులో ఉంటుంది.
2. ప్రతి షెడ్యూల్‌కు ప్రారంభ తేదీ ఉంటుంది; ఫీజు షెడ్యూల్ ఇకపై చెల్లుబాటు కానప్పుడు ముగింపు తేదీ జోడించబడుతుంది.